BeTheme Theme Opt × | About Us | cygni × | LOG IN × | intoDNS: cygni.com - × | Edit Page ‹ Welcome × | News & Events | Wel × | Eenadu-Paper-News- ×
cygni.com/wp-content/uploads/2015/03/Eenadu-Paper-News-Cygni.jpg

# పగలూ రాత్రి వెలుగే!

● తరగని వనరులతో రోజువారీ అవసరాలు తీరేలా...
● హైటెక్స్‌లో ఎలక్ట్రిక్, సౌర సాంకేతిక ప్రదర్శన

ఈనాడు, హైదరాబాద్

విద్యుత్తు కొరత సమస్యకు 'గోవా'తో పరిష్కారం.. వైఫైతో రంగులు మారే ఇంటి అలంకరణ విద్యుత్తు దీపాలు.. డీసీ కరెంట్‌తో నడిచే కరెంటు ఉపకరణాలు.. వేసవిలో ఉక్కపోతకు విరుగుడునిచ్చే సౌర టోపీ.. గాల్లో ఎగరని హెలికాప్టర్.. మనకు కావాల్సిన కరెంటును మనమే ఉత్పత్తి చేసుకునే నెట్‌మీటరింగ్ విశేషాలతో 'ఎలక్ట్రిక్ ఎక్స్‌పో', రెన్యూవబుల్ ఎక్స్‌పో' గురువారం ప్రారంభమైంది. మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు జరిగే ప్రదర్శనలో కొత్తతరం విద్యుత్తు ఉపకరణాలు, సౌర, పవన విద్యుత్తు పలకల ఉత్పత్తిదారులు, డిస్కం, నెడ్‌క్యాప్ స్టాళ్లు ఏర్పాటయ్యాయి.



### సౌర ఇల్లు..

ఇంట్లో విద్యుత్తు ఉత్పత్తికే కాకుండా పిల్లలు ఆడుకునే ఆటవస్తువులు కూడా సౌరశక్తితో నడిచేవి ప్రదర్శనలో ఉన్నాయి. పిల్లలకు సౌర విద్యుత్తు ప్రాధాన్యత తెలిపే విధంగా చిన్న పాటి ఇల్లు సౌర మోడల్‌లో ఆకట్టుకుంటోంది. రాత్రి ఇంట్లో అలంకరణగా ఉపయోగించుకోవచ్చు. పిల్లలు ఆడుకునేందుకు సౌర విద్యుత్తుతో నడిచే హెలికాప్టర్ చుట్టూ సందర్శకులు చక్కర్లు కొడుతున్నారు. పంకాలు తిరగడం వరకే ఇది పరిమితం. గాల్లోకి ఎగరని హెలికాప్టర్ అన్నమాట. ఎండ వేడిమి నుంచి తప్పించుకునేందుకు నెత్తిన టోపీ పెట్టుకుంటాం. ఉక్కపోతతో అల్లాడిపోతాం. ఒక ఫ్యాన్ ఉంటే.. ఇదే ఆలోచనతో సౌర శక్తితో నడిచే ఫ్యాన్‌ను టోపీలో అమర్చారు.

### మొబైల్ పలకలు..

పెద్ద సౌర పలకలనైతే ఒక చోట అమర్చాల్సి ఉంటుంది. ఎక్కడికంటే అక్కడ కిటికీలకు చిన్న సౌరపలకలను అమర్చుకోవచ్చు. నగరం నుంచి ఊరు వెళుతున్నప్పుడు బాక్స్‌లో పెట్టి తీసుకెళ్లవచ్చు. అక్కడ పగలంతా కరెంట్ ఉండదు. మొబైల్స్ ఛార్జింగ్ సమస్యలు ఉంటాయి. వీటికి పోర్టబుల్ సోలార్ ల్యాంప్ ఉపయోగకరం. 3 వాట్ల ఎల్ఈడీ బల్బు నాలుగైదు గంటలు రావడంతో పాటు మొబైల్స్ ఛార్జింగ్ కూడా చేసుకోవచ్చు. మూడు లైట్లు, రెండు చిన్న ట్యూబ్‌లు.. పలకల వాట్స్ సామర్థ్యాన్ని బట్టి ధరల శ్రేణి రూ.1800 నుంచి రూ.4500 వరకు అందుబాటులో ఉన్నాయి.

### వైఫై వెలుగులు...

ఇంట్లో అలంకరణకు ప్రాధాన్యం పెరిగింది. రంగులు మారే ఎల్ఈడీలు వచ్చాయి. వీటిని వైఫైతో ఆపరేట్ చేసే సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేశారు. ట్యాబ్, స్మార్ట్‌ఫోన్ నుంచే మనకు కావాల్సిన రంగుల్లోకి మార్చుకోవచ్చు. ఇంట్లో, కార్యాలయాల్లో సీలింగ్‌కు ఎక్కువగా వీటిని ఉపయోగిస్తుంటారు. ఆర్‌జీబీడబ్ల్యూ అంటే ఎరుపు, ఆకుపచ్చ, నీలం, తెలుపు రంగుల్లో మార్చుకోవచ్చు.


సౌర టోపీ




### గోవా కరెంట్

సౌర విద్యుత్తును పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదు. ఇక్కడ ఉత్పత్తి అయిన డీసీ లోడును ఎ.సి. విద్యుత్తులోకి మార్చి ఉపకరణాలకు వినియోగిస్తున్నాం. దీనివల్ల 50 శాతం వృథా అవుతుంది. ఐఐటీ మద్రాస్‌తో కలిసి స్పైజీఎస్‌బి ఎనర్జీ సంస్థ సౌర డీసీ విద్యుత్తుతో ఉపకరణాలను వినియోగించొచ్చు అంటోంది. ఫ్యాన్ వేగంగా తిరగాలంటే ఏసీ విధానంలో గరిష్ఠంగా 70వాట్ల వరకు కావాలి. డీసీలో 32వాట్లతోనే నడుస్తుంది. లైటింగ్, ఫ్యాన్ వంటి వాటిని డీసీతో నిర్వహించుకోవచ్చు. సౌర విద్యుత్తుతో నేరుగా సాధ్యం అంటున్నారు. దీనిని 'గ్రిడ్ ఆఫ్ అపార్ట్‌మెంట్స్-గోవా' పిలుస్తున్నారు. ప్రత్యేక మీటరింగ్ అమర్చుతారు. డీసీ సౌర విద్యుత్తుకు యూనిట్ ఛార్జీగా రూ.6 చెల్లించాలి. నెలకు రూ.300 ఫిక్స్‌డ్ ఛార్జి.


సందర్శకుల సందడి

### కరెంట్ లేనప్పుడు నడిచే ఫ్యాన్...



అసలే వేసవి కాలం. ఇంట్లో ఫ్యాన్ లేకుండా ఉండగలమా. కరెంట్ ఉంటే సమస్య లేదు. కరెంట్ లేనప్పుడు.. సౌరశక్తితో నడిచే ఫ్యాన్ ప్రదర్శనలో ఉంచారు. 20 వాట్ల సామర్థ్యం కల్గిన సౌర పలకలతో ఇది పనిచేస్తుంది. పగలు ఉండే రేడియేషన్ ఆధారంగా కరెంట్ లేనప్పుడు నాలుగైదు గంటలు వరకు పనిచేస్తుంది.

### వెయ్యి గంటలు.. ఒక యూనిట్...



ఎల్ఈడీ టేబుల్ ల్యాంప్ ఆకర్షిస్తోంది. డెస్క్, బెడ్ ల్యాంప్, పెన్‌స్టాండ్‌గా వినియోగించుకునే వీలుంది. వెయ్యి గంటలు వాడితే ఒక యూనిట్ విద్యుత్తు ఖర్చవుతుంది. 2నెలలకు రూ.2మాత్రమే ఖర్చు. కొనాలంటేనే ఒక్కోటి రూ.2వేలు.

welcometocygni.wor....xml
Show all downloads...
01:37
19-05-2015

BeTheme Theme Opt × | About Us | cygni × | LOG IN × | intoDNS: cygni.com - × | Edit Page ‹ Welcome × | News & Events | Wel × | SaakshiPaper-News-C ×
cygni.com/wp-content/uploads/2015/04/SaakshiPaper-News-Cygni.jpg

సాక్షి e-paper

Print Email Clip Article Image View
Rate This Article

# డీసీ కరెంట్‌కు జై కొట్టండి!

వేసవి వచ్చిందంటే చాలు.. కరెంటు కోతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. బ్యాటరీ ఇన్వర్టర్లతో పనిజరుపుకోవచ్చుకానీ... బోలెడు డబ్బు ఖర్చవుతుంది. మరి ప్రత్యామ్నాయం? తాము అందిస్తామంటోంది సిగ్నీ సంస్థ! ఐఐటీ మద్రాస్ సహకారంతో తాము రూపొందించిన గ్రీన్ ఆఫీస్ అపార్ట్‌మెంట్ (జీఓఏ) వ్యవస్థ ద్వారా కరెంటు వాడకాన్ని తగ్గించడంతోపాటు అతితక్కువ ఖర్చుతో బ్యాకప్ పవర్‌ను పొందవచ్చునని, గ్రిడ్ ద్వారా అందే విద్యుత్తును కూడా అతితక్కువగా వాడుకోవడం ద్వారా విద్యుత్తును ఆదా చేయవచ్చు. ఆసక్తికరమైన ఈ సరికొత్త ఆవిష్కరణ వివరాలు...



విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేసినా వాటిని ఆల్టర్నేట్ కరెంట్ (ఏసీ), డైరెక్ట్ కరెంట్ (డీసీ)అని రెండు రకాలుగా వాడుకునే అవకాశముంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏసీ కరెంట్ వాడకమే ఎక్కువ. బల్బులు, ఫ్యాన్లు, ఏసీ, వాషింగ్ మెషీన్, టీవీలు ఇలా అన్ని ఎలక్ట్రిక్ పరికరాలను కూడా ఏసీ కరెంట్‌ను దృష్టిలో ఉంచుకునే తయారు చేశారు. దురదృష్టమేమిటంటే... ఈ ఏసీ కరెంట్ అంత సమర్థమైంది కాదు. అదలా ఉంచితే సౌరశక్తి ద్వారా డైరెక్ట్ కరెంట్ ఉత్పత్తైతే... ప్రత్యేక పరికరాల ద్వారా దాన్ని ఏసీగా మార్చుకుని వాడుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కనీసం 20 శాతం విద్యుత్తు వృథా అవుతుంది. ఈ నష్టాన్ని లేకుండా చేస్తే...? నేరుగా డీసీ కరెంట్‌నే వాడుకోగలిగితే? అన్న ఆలోచనకు వాస్తవ రూపం జీఓఏ వ్యవస్థ.

**ఏముంటాయి దీంట్లో?**

జీఓఏ ఒకరకంగా సౌరశక్తి వ్యవస్థే. కాకపోతే సోలార్ ప్యానెళ్లు మొదలుకొని దీంట్లోని అన్ని పరికరాలు డీసీ విద్యుత్తుతో సమర్థంగా పనిచేసేలా రూపొందించారు. ఐఐటీ మద్రాస్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అధ్యాపకుడు, శాస్త్రవేత్త అశోక్ ఝున్‌ఝున్‌వాలా ఆలోచనల ఆధారంగా సిద్ధమైన ఈ వ్యవస్థలో సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలు, కొన్ని ప్రత్యేకమైన పరికరాలు ఉంటాయి. ప్రస్తుతానికి దీన్ని అపార్ట్‌మెంట్లలో ఉపయోగించేందుకు వీలుగా తయారు చేశారు.

**వాయిదాల పద్ధతిలో...**

డీసీ కరెంట్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునేందుకు ముందస్తు పెట్టుబడులేవీ అవసరం లేదని, మొత్తం తామే సమకూర్చి, అపార్ట్‌మెంట్ యజమానుల నుంచి వాయిదాల పద్ధతిలో వసూలు చేసుకుంటామని సిగ్నీ సంస్థ ప్రతినిధి దీపక్ గుజరాతి అంటున్నారు. రెండు పడకగదులున్న అపార్ట్‌మెంట్‌కు నెలకు రూ.300, మూడు పడకగదులుంటే రూ.400 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. దీంతోపాటు వాడుకునే విద్యుత్తును బట్టి యూనిట్‌కు రూ.8 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో అపార్ట్‌మెంట్‌కు ఏర్పాటు చేసే ప్రత్యేక మీటర్ ద్వారా వాడకాన్ని లెక్కించవచ్చునని చెప్పారు. పదేళ్ల వాయిదాల తరువాత మొత్తం వ్యవస్థ అపార్ట్‌మెంట్ వాసుల సొంతమవుతుందని, ఈ మధ్యలో బ్యాటరీలను మార్చడం, మెయింటెనెన్స్ మొత్తం కంపెనీనే చేపడుతుందని వివరించారు. ఒక్కో వ్యవస్థ కోసం 800 నుంచి వెయ్యి చదరపు అడుగుల పైకప్పు స్థలం అవసరమవుతుందని తెలిపారు. సంప్రదాయ సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుంటే దీనికి రెండింతల స్థలం అవసరమవుతుంది.

**50 శాతం విద్యుత్తు ఆదా...**

ఏసీ విద్యుత్ స్థానంలో డీసీని వాడటం ద్వారా కనీసం 50 శాతం విద్యుత్తు ఆదా అవుతుంది. ఉదాహరణకు సాధారణ ఫ్యాన్ పూర్తి వేగంతో తిరిగినప్పుడు దాదాపు 72 వాట్ల విద్యుత్తు వాడుతుందనుకుంటే... బ్రష్‌లెస్ డీసీ ఫ్యాన్ కేవలం 30 వాట్లు మాత్రమే వాడుతుంది. తక్కువ స్పీడ్‌తో తిరిగేటప్పుడు ఇది ఆరువాట్లు మాత్రమే ఉంటుంది. టీవీలు, మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల విషయంలోనూ ఇంతే. సిగ్నీ అందించే ఒక్కో వ్యవస్థ ద్వారా ప్రతి అపార్ట్‌మెంట్ 5 బల్బులు, మూడు ట్యూబ్‌లైట్లు, రెండు ఫ్యాన్లు, ఒక టెలివిజన్‌ను నడిపించుకోవచ్చునని, వాషింగ్‌మెషీన్, రిఫ్రిజిరేటర్లు, ఏసీల వాడకం మాత్రం ప్రస్తుతానికి సాధ్యం కాదని చెప్పారు. పైగా ఈ వ్యవస్థలో 230 వోల్టుల స్థానే కేవలం 48 వోల్టులు మాత్రమే వాడతారు కాబట్టి షాక్ కొట్టే అవకాశమూ ఉండదు.

అడ్రస్: Cygni Energy Pvt Ltd
Lansum House, Plot no: 28-3, Ro
78, Jubliee Hills, Hyderabad Tel

welcometocygni.wor....xml
Show all downloads...
01:36
19-05-2015